క్లుప్తంగా

ఘనంగా బడ్డిపోలమ్మ జాతర

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని పలాస బడ్డిపోలమ్మ యాత్ర ఘనంగా జరిగింది. ఏటా ఉగాది సందర్భంగా జరిగే యాత్ర మంగళవారం ప్రారంభమై బుధవారం ప్రత్యేక పూజలతో ముగిసింది. పరిసర ప్రాంతాలకు చెందిన మహిళలు, ప్రజలు పూజల్లో పాల్గొన్నారు.

25న అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ట

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి 20వవార్డు లేబరుకాలనీ శివారు ఆర్టీసీ కాంప్లెక్సు ఎదురుగా ఏర్పాటు చేసిన అభయాంజనేయస్వామి విగ్రహాన్ని ఈ నెల ప్రతిష్ఠించనున్నారు. ఈ విషయాన్ని నిర్వహణ కమిటీ అధ్యక్షుడు అంబటి ఆనందరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 25, 26వ తేదీల్లో ప్రతిష్ఠతో పాటు ప్రత్యేక హోమాలు ఉంటాయన్నారు.

డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

టెక్కలి: టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. బీఏ, బీకాం, బీఎస్సీ తదితర కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేయాలనుకునే విద్యార్థులు కళాశాల పని వేళల్లో సంప్రదించాలని సూచించారు.

రచయిత గుమ్మడికి సత్కారం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన జనజాగృతి సాహితీ సమాఖ్య కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు, సన్మానపత్ర రచనలో పేరుగాంచిన గుమ్మడి సాంబమూర్తిని సత్కరించారు. జనజాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు తెప్పల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు సేవలను కొనియాడుతూ సన్మానించారు.

సూక్ష్మ కళాకారుడికి సత్కారం



సత్కారం పొందుతున్న రమేష్ఆచారి

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన సూక్ష్మకళాకారుడు కొత్తపల్లి రమేష్ఆచారికి అరుదైన గౌరవం దక్కింది. శ్రీకాకుళం పట్టణంలో కంపోస్టు కాలనీలో ఉన్నటువంటి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం భవనంలో నిర్వహించిన ఉగాది సంబరాల్లో భాగంగా ఈయన్ని సత్కరించి అభినందించారు.

ఘనంగా శామ్యూల్ హానిమన్ జయంతి



హానిమన్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కవిటి: గ్రామీణులకు హోమియో వైద్యాన్ని అందించిన పితామహుడు శామ్యూల్ హానిమన్ అని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్.దాస్, డాక్టర్ దుర్గాప్రసాద్‌పట్నాయక్ అన్నారు. హానిమన్ జయంతి సందర్భంగా జగతి గ్రామంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. హానిమన్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పి.వరప్రసాద్, దిక్కల బాబూరావు, బావన సీతారామ్మూర్తి పాల్గొన్నారు.

ఘనంగా భూసర్వే దినోత్సవం

వజ్రపుకొత్తూరు: మండల తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ భూ సర్వే దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. మండల సర్వేయర్ కె.తిరుపతిరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్వే ఉప పరిశీలకులు భాస్కరరావు ముఖ్యఅతిథిగా హాజరై కేటక్ కట్ చేశారు. సర్వే దినోత్సవ విశిష్టతలు, సర్వే శాఖ కాలపరిణామక్రమంలో ఎంత అభివృద్ధి చెందిందో వివరించారు. ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగులు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ హరీష్, మండల కోఆర్డినేటర్ సోమేష్, సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

పోస్టల్ సేవలు మరింత చేరువ

- సూపరింటెండెంట్ హరిబాబు



రికార్డులు పరిశీలిస్తున్న హరిబాబు

ఇచ్ఛాపురం: ప్రజలకు తపాలా సేవలు మరింత చేరువ చేస్తామని సూపరింటెండెంట్ ఎ.హరిబాబు అన్నారు. స్థానిక పోస్టల్ కార్యాలయాన్ని బుధవారం సందర్శించి రికార్డులు పరిశీలించారు. ప్రజలకు అందించే సేవల్లో జాప్యం లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. స్థానిక పోస్టల్ కార్యాలయంలో మరో సేవింగ్ ఖాతా కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆధార్‌కార్డులో ఒక సవరణ చేసేందుకు రూ. 50, కొత్తగా ఆధార్ నమోదు లేదా ఒకటికంటే ఎక్కువగా పాత ఆధార్ కార్డులో సవరణలు చేసేందుకు రూ.100 చెల్లించాలని పేర్కొన్నారు. పోస్టల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ ఉన్నారు.

ప్రజలకు అండ 'ఫ్యాన్'

- జోరుగా వైఎస్సార్‌సీపీ నాయకుల ప్రచారం
- ప్రజల నుంచి అనూహ్య స్పందన



సంతబొమ్మాళి: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వృద్ధురాలును కోరుతున్న దువ్వాడ శ్రీనివాస్

సంతబొమ్మాళి: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండడంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. గత ఐదేళ్లలో చేకూరిన లబ్ధి, చేసిన అభివృద్ధిని తెలియజేస్తున్నారు. ఫ్యాన్ గుర్తే ప్రజలకు అండ అనే విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. టెక్కలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ బోరుభద్ర గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. టీడీపీ నాయకుల మాయమాటలను ఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు, స్థానిక సర్పంచ్ పి.లక్ష్మీకాంతం, ఎంపీటీసీ సభ్యురాలు సీహెచ్ జయలక్ష్మి, నాయకులు కోత సతీష్, పి.రవికుమార్‌రెడ్డి, ఎం.అప్పారావు, నక్క భీమారావు, పి.రామకష్ణ, ఎం.నాగభూషణరావు, పి.శ్రీనివాస్‌రెడ్డి, ఆర్.రామిరెడ్డి, తంగి బాబూరావు, ఎం.రమణమూర్తి, సీహెచ్ చిన్నారావు, బి.సీతారాం, కె.భాస్కరరావు, పి.పాపారావు, బి.లక్ష్మయ్య ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే జగన్ అజెండా



కంచిలి: జాడుపూడి పిరియా విజయకు బొట్టుపెడుతున్న మహిళలు

కంచిలి:

అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అజెండా అని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ అన్నారు. జాడుపూడి పంచాయతీ పరిధి జాడుపూడి, గొల్లపుట్టుగ, జాడుపూడి కాలనీ, బసవపుట్టుగ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన మంచిని వివరించారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను చేరువ చేసిన ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌కు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, ఇప్పిలి క్రిష్టారావు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, ఏఎంసీ చైర్మన్ ఎస్.బాబూరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు యారడి ఆనందరావు, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు జామి జయ, సర్పంచ్ పలికల ద్రాక్షాయని, పలికల జయరాం, కొల్లి ఈశ్వరరావు, దుర్గాసి ధర్మారావు పాల్గొన్నారు.

సంక్షేమానికి పట్టం కట్టండి



ఇచ్ఛాపురం: మున్సిపాలిటీలో ప్రచారం చేస్తున్న పిరియా విజయ

ఇచ్ఛాపురం: రానున్న ఎన్నికల్లో సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఇచ్ఛాపురం అభ్యర్థి పిరియా విజయ కోరారు. మున్సిపాలిటీ పరిధి తొమ్మిదో వార్డులో పురపాలకసంఘం పాలకవర్గ సభ్యులు, స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలు పంచుతూ ఓట్లను అభ్యర్థించారు. మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్లు ఉలాల భారతీదివ్య, లాబాల స్వర్ణమణి, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, జేసీఎస్ అధ్యక్షుడు సాలిన డిల్లి, ప్రచారవిభాగ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఆదిరెడ్డి, క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు అన్వేష్, వార్డు కౌన్సిలర్లు బచ్చు జగన్, ప్రేమ్‌కుమార్, పి.మధుమూర్తి, పి.జేశ్వరరావు, నీలాపు లక్ష్మి, సీహెచ్ జగన్నాయకులు, చాత్తాద శ్రీవైష్ణవ కార్పొరేషన్ డైరెక్టర్ రాంజీ, పార్టీ నాయకులు పిలక సంతు, పరపటి కోటిరెడ్డి, చాట్ల తిరుపతి, టెంక లోకేశ్, నీలాపు డిల్లి, దక్కత లోకనాథం, చాట్ల లోహిదాస్, ధర్మతేజ, పితాంబర్, కాళ్ల దేవ, కె.మదన్, గుజ్జు తారకేశ్వరరావు ఉన్నారు.

సంక్షేమ పాలనను కొనసాగించుకుందాం: మంత్రి అప్పలరాజు



వజ్రపుకొత్తూరు రూరల్: మంత్రి అప్పలరాజును ఆప్యాయంగా పలకరిస్తున్న అవ్వ

వజ్రపుకొత్తూరు రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి సంక్షేమ పాలన కొనసాగించుకుందామని పలాస ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. అక్కుపల్లి, బైపల్లి, బాతుపురం, రిట్టపాడు, గంగాధరపల్లి, పల్లిసారధి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా అప్పలరాజుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు, యువకులు పూల వర్షం కురిపించారు. జగనన్న, రాజన్న పాటలకు యువకులు, మహిళలలో కలిసి సీదిరి అప్పలరాజు నృత్యాలు చేసి జోష్ నింపారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా గ్రామ వీధుల్లో ప్రచారం చేపట్టి గడప గడపకు వెళ్లి అవ్వా తాతల యోగాక్షేమాలు అడిగి తెలుకొని వారి ఆశీర్వాదం కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పాలిన శ్రీనివాసరావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షులు గురయ్యనాయుడు, పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావు దొర, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి సంక్షేమాన్ని కొనసాగించండి



టెక్కలి: తేలినీలాపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు

టెక్కలి: ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సంక్షేమాన్ని కొనసాగించాలని కోరుతూ మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులంతా ఎన్నికల ప్రచారాలు నిర్వహించారు. తేలినీలాపురం, విశ్వనాథపురం, శ్రీరంగం తదితర గ్రామాల్లో పర్యటించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు, మండల అధ్యక్షుడు కె.అజయ్, సర్పంచ్ పి.లక్ష్మి, పీఏసీఎస్ చైర్‌పర్సన్ ఎస్.సత్యం, వైస్ ఎంపీపీలు పి.రమేష్, ఎం.కిషోర్, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, నాయకులు హనుమంతు వెంకటేశ్వరరావు, పి.చంద్రశేఖర్, పి.వైకుంఠరావు, ఆంజనేయులు, బి.తులసీరావు, పి.మోహన్‌రావు, మురళీరెడ్డి, బి.రామకృష్ణ, డి.కూర్మారావు, బి.ధనుంజయ్‌రావు,బి.రాకేష్, కె.సూర్యం, డి.శ్రీను, అప్పిచ్చి రెడ్డి, బి.రాజేష్ , బాలకృష్ణ ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



నందిగాం: వేతనదారులతో మాట్లాడుతున్న నాయకులు

నందిగాం: రానున్న ఎన్నికల్లో టెక్కలి ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి కోరారు. మండల కేంద్రంలోని నందిగాంలో పనిచేస్తున్న ఉపాధి వేతనదారులను జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, కురమాన బాలకృష్ణారావు, అంబోడి విష్ణుతో పాటు కలిసి ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ మంచి చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

అక్రమ రవాణాపై దృష్టి సారించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్వో సుదర్శన్ దొర

ఇచ్ఛాపురం రూరల్: సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పోలీసు అధికారులు, సిబ్బంది అక్రమ రవాణాపై దృష్టి సారించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి బి.సుదర్శన్ దొర అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోని తన చాంబర్‌లో నియోజవర్గంలోని పోలీసు అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిమితికి మించి నగదు పట్టుబడితే సీజ్ చేయాలని, ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వినియోగించే గిఫ్ట్స్, మద్యం, సారా, గంజాయి వంటి అక్రమ రవాణాను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. అభ్యర్థులు నామినేషన్ వేసే సమయంలో నియోజకవర్గంలో శాంతి భద్రతల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. తహసీల్దార్ ఎం.భాస్కర అప్పారావు, ఎన్నికల ఉప తహసీల్దార్ బలివాడ శ్రీహరి రావు, ఇచ్ఛాపురం, సోంపేట సీఐలు టి.ఇమ్మాన్యూల్ రాజు, హెచ్.మల్లేశ్వరరావు, ఇచ్ఛాపురం రూరల్, పట్టణం, బారువ, సోంపేట, కవిటి మండలాల ఎస్సైలు ఎస్.లక్ష్మణరావు, సత్యన్నారాయణ, ఎల్.చంద్రశేఖరరావు, బడ్డ హైమావతి, రాములు పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యం మెరుగుపడాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న తిరుమల చైతన్య

కోటబొమ్మాళి: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యం మరింత మెరుగుపడాలని.. అందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని డైట్ ప్రిన్సిపాల్ తిరుమల చైతన్య అన్నారు. గట్లపాడు ప్రాథమిక పాఠశాలలో అభ్యాసన తీరును అధ్యాపక బృందంతో కలిసి బుధవారం పరిశీలించారు. అనంతరం పాఠశాల ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి.. నిర్వహణ సరిగాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణతీరు మారేవిధంగా చూడాలని హెచ్‌ఎం ఆర్.అప్పారావుకు సూచించారు. ఎంఈవో-1 ఎస్.అప్పలరాజు, ఆధ్యాపక బృందం సభ్యులు భారతమ్మ, వేణుగోపాలరావు, లీలామోహన్‌బాబు ఉన్నారు.

కానూరికి విప్లవ జోహార్లు



కానూరి వెంకటేశ్వరావు చిత్రపటం వద్ద జోహార్లు పలుకుతున్న ప్రజాసంఘాల నాయకులు

కాశీబుగ్గ: విప్లవ సాంస్కృతిక ఉద్యమ ధ్రువతార, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకుడు కామ్రేడ్ కానూరి వేంకటేశ్వరరావు తొమ్మిదో వర్ధంతి సభ బుధవారం సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సాౖర రామారావు అధ్యక్షతన పలాస సూదికొండ కాలనీలోని న్యూడెమొక్రసీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కానూరికి విప్లవ జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కార్యదర్శి కొసెంటి సోమేశ్వరరావు, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్, ఏఐకేఎంఎస్ నాయకులు వంకల పాపయ్య, ఆనంద్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

సంగీతంతో మానసిక ఉల్లాసం



కళాకారులను సత్కరిస్తున్న ఎంపీపీ పుష్ప

ఇచ్ఛాపురం రూరల్: శ్రవ్యమైన సంగీతంతో మానసికోల్లాసం కలుగుతుందని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. టి.బరంపురం సీతారాముల ఆలయంలో వసంత నవరాత్రులు కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వహించిన స్వర నీరాజనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె కళాకారులు దక్కత వాసురెడ్డి, మచ్చ నీలాద్రి, ధూపాన పరుశురాంలను సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కారంగి త్రినాథ్‌రెడ్డి, మురపాల తోంకాయ, తిమ్మారుసురెడ్డి, వైఎస్సార్‌సీపీ సాంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్ తిప్పన ధనుంజయరెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలి

సోంపేట: ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సుదర్శన్ దొర అన్నారు. సోంపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద నాలుగు మండలాల ఎన్నికల అధికారులు, సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రూట్, సెక్టార్ అధికారుల విధులను తెలియజేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. సోంపేట, ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి తహసీల్దార్‌లు కె.విజయ్‌కుమార్, ఎం.బి.అప్పారావు, ఎం.లక్ష్మి, ఎం.వి.కె.ఎస్ రవి పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా



నందిగాం: రాజీనామా పత్రాలను ఎంపీడీవోకు అందజేస్తున్న వలంటీర్లు



టెక్కలి: రాజీనామా చేసిన గూడేం గ్రామ సచివాలయం వలంటీర్లు



కవిటి: జగతిలో రాజీనామా పత్రాల్ని చూపువుతున్న దృశ్యం



ఇచ్ఛాపురం రూరల్: రాజీనామా చేసిన ఇచ్ఛాపురం మండల వలంటీర్లు



టెక్కలి: మేఘవరంలో రాజీనామా చేసిన వలంటీర్లు



ఇచ్ఛాపురం: రాజీనామాలను కమిషనర్ రమేష్‌కి అందజేస్తున్న దృశ్యం

నందిగాం: మండలంలోని 22 సచివాలయాల పరిధిలోని గ్రామ వలంటీర్లు బుధవారం ముకుమ్మడిగా రాజీనామాలు చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన 263 మంది వలంటీర్లు ఎంపీడీవో శివప్రసాద్‌కు తమ రాజీనామా పత్రాలకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ నాయకులు తమపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి నిస్వార్థంగా సేవ చేస్తున్న తమ విధులను అడ్డుకున్నారని వాపోయారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి తమవంతు కృషి చేస్తామన్నారు.

- టెక్కలి: మండలంలోని గూడేం గ్రామ సచివాలయం పరిధిలోని గ్రామ వలంటీర్లు బుధవారం మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. ఈ ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా సైనికుల్లా పనిచేసేందుకు తామంతా రాజీనామాలు చేసినట్లు వారంతా పేర్కొన్నారు.
- కవిటి: మండలంలోని జగతి సచివాలయానికి చెందిన పలువురు గ్రామవలంటీర్లు రాజీనామా చేశారు. సచివాలయ కార్యదర్శి అట్టాడ విజయకుమార్‌కు రాజీనామాపత్రాల్ని అందించారు.
- ఇచ్ఛాపురం రూరల్: మండలానికి చెందిన 76 మంది వలంటీర్లు ముకుమ్మడిగా రాజీనామా చేశారు. తమపై టీడీపీ, జనసేన పార్టీకి చెందిన నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలకు మనస్తాపం చెంది తమ విధులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఎంపీడీవో వైవీ రాజేంద్రప్రసాద్‌కు తమ రాజీనామా పత్రాలను అందజేశారు.
- టెక్కలి: మేఘవరం పంచాయతీ పరిధికి చెందిన 21 మంది వలంటీర్లు రాజీనామాలు చేశారు. టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించడానికి సైనికుల్లా పనిచేస్తామని వెల్లడించారు.
- ఇచ్ఛాపురం: పురపాలకసంఘం పరిధిలోని 26 మంది వార్డు వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. మున్సిపల్ కమిషనర్ ఎస్.రమేష్‌కి రాజీనామా పత్రాలను అందజేశారు.

స్నేహితుల ఔదార్యం



గీతకు సాయాన్ని అందజేస్తున్న దృశ్యం

నందిగాం: తమతో పాటు పదో తరగతి వరకు చదివిన స్నేహితుడు అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే తలంపుతో స్నేహితులంతా కలిసి ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించారు. నందిగాం పట్టణానికి చెందిన బులక మల్లేశ్వరరావు 1997-98 విద్యా సంవత్సరంలో స్థానిక ఉన్నత పాఠశాలలో టెన్త్ వరకు చదివాడు. అనంతరం బైక్ మెకానిక్‌గా పనిచేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొచ్చేవారు. అయితే అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు.

విషయం తెలుసుకున్న స్నేహితులు రూ. 50 వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని మల్లేశ్వరరావు భార్య గీతకు బుధవారం అందజేసి ఔదర్యాన్ని చాటుకున్నారు. స్నేహితులు అట్టాడ రాంబాబు, కొంకి జగదీష్, బొడ్డు నీలయ్య, మట్ట ఉమాపతి, బల్ల కోటేశ్వరరావు, ముద్దాడవాసు, కొమ్మాన ప్రదీప్, బల్ల కృష్ణారావు, మట్ట నారాయణరావు ఉన్నారు.

అసమర్థులకు ఓటేస్తే అంధకారమే

- మంత్రి సీదిరి అప్పలరాజు



మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

వజ్రపుకొత్తూరు రూరల్: రాజకీయ అనుభవం ఉందని చెప్పుకుంటున్న అసమర్థ నాయకులకు ఓటేస్తే రాష్ట్రం అంధకారం అవుతోందని, అధికారం కోసం మోసపూరిత హామీలను గుప్పిస్తున్న చంద్రబాబు మాటలను నమ్మి మోసపోవద్ద ప్రజలకు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు విజ్ఞప్తి చేశారు. పల్లిసారధి గ్రామంలో బుధవారం రాత్రి ఎన్నిక ప్రచార సభలో మాట్లాడారు. తండ్రి పేరు చెప్పుకొని రెండుసార్లు ఎంపీగా గెలిచిన రామ్మోహన్‌నాయుడు జిల్లాకు ఏంచేశారో చెప్పాలని ప్రశ్నించారు. 60 ఏళ్ల పాలనలో గౌతు కుటుంబ సభ్యులు జలగలా ప్రజలను పట్టిపీడించారని విమర్శించారు. గౌతు కుటుంబీకుల 60 ఏళ్ల పాలన.. 60 నెలల మంత్రి అప్పలరాజు పాలనలో ఉద్దాన ప్రాంతంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. జీఎస్టీ (గౌతు సర్వీస్ టాక్స్) పేరుతో వ్యాపారులను పట్టిపీడించడంతో వ్యాపారాలు చేయడానికి వ్యాపారస్తులు భయపడిపోయారని గుర్తు చేశారు. నేడు పలాసలో అన్నిరకాల షాపింగ్ మాల్స్ రావడంతో ఉద్దానం యువతకు ఉపాధి లభించిందన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం పూర్తి చేసి అభివృద్ధి, సంక్షేమంతో ప్రజారంజక పాలన సాగించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో మళ్లీ గెలిపించుకొని సంక్షేమ పాలనను కొనసాగించుకుందామన్నారు. ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, సర్పంచ్‌లు ఎంపీటీసీ సభ్యులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు లండ రామలింగం, మద్దు పరమేశ్వరి, డొంక సరిత, బత్తిని సృజన లక్ష్మీనారాయణ, కుసుమ హేమంత్, పిట్ట గీతారాణి, కె.మల్లేశ్వరరావు, ఇరోతు హేమంత్ ఉన్నారు.